# రైతుల ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి



**వంగర ధాన్యం కొనుగోలు కేంద్రం, రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

**హనుమకొండ/భీందేవరపల్లి/ ఎల్కతుర్తి 13 మే 13(వుదయం ప్రతినిధి) :**

గ్రామ సమైక్య సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఎల్కతుర్తి మండలంలోని వంగర గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి వంగర గ్రామంలో ఇప్పటివరకు 3,500 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ కు వివరించారు. ఇంకా సుమారు 15 లారీల వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వేగంగా మిల్లర్లకు పంపించి, రైతుల ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అనంతరం కలెక్టర్ మాణిక్యపురి వెంకటేశ్వర రైస్‌మిల్లును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేకరిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. అలాగే ఎఫ్‌సీఐ గోదాములకు ధాన్యం తరలింపు విధానంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత యాజమాన్యానికి సూచించారు.

అనంతరం ఎల్కతుర్తి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. మక్కల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని

అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శీను, జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, డిసిఓ సంజీవ రెడ్డి, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రమణన్న



**జయశంకర్ భూపాలపల్లి మే 13(వుదయం జిల్లా ప్రతినిధి)**

భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు బుధవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో చింత నిప్పుల మల్లయ్య లక్ష్మి కుమారుడు నాగార్జున మేఘన వారి వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం భూపాలపల్లి పటంలోని పుష్ప గార్డెన్లో వీరమల్లు కుమార్తె శిరీష వంశీకృష్ణ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు అదేక్రమంలో మంజూరు నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌస్ లో బుర్ర అశోక్ గౌడ్ సాయి ప్రసన్న వివాహ వేడుకల్లో పాల్గొన్నారు మరోవైపు మోరంచపల్లి విజయ బాలాజి గార్డెన్స్ లో అంజలి విజయ్ వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ వాస్తవ్యులు ముష్క కుమార్ స్వామి శోభ కుమార్తె తేజస్విని గణేష్ వివాహ వేడుకల్లో పాల్గొన్నారు గోరుకొత్తపల్లి మండలం చెన్నాపూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీకాంత్ స్వాతి వివాహం అనంతరం అదే గ్రామానికి చెందిన రమేష్ మునేశ్వరి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు సాయిరాం గార్డెన్ నర్సక్కపల్లె లో మొగుళ్ళపల్లి మండలం పాత ఇస్పేట గ్రామ వాస్తవ్యులు కావ్య వినయ్ వివాహ వేడుకల్లో అనంతరం హనుమకొండలోని పొద్దుటూరి గార్డెన్ శ్రీనివాస్ రెడ్డి కుమార్తె సౌమ్య నితిన్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని అనంతరం హనుమకొండ భీమారంలోని జిఎంఆర్ గార్డెన్లో రచన రంజిత్ వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వ నమోదు జోరు



**10 ఏళ్లు ప్రతిపక్ష పాత్ర... ఇప్పుడు అధికారిక గుర్తింపుతో పోరాటం": కృష్ణ బంటు అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలే లక్ష్యం... మే 17 వరకు గడువు**

**సూర్యాపేట, మే :13(వుదయం)**

సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజేఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోందని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు తెలిపారు.

జిల్లాలోని 23 మండలాల్లో గత వారం రోజులుగా యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం అరవపల్లి, నాగారం మండల కేంద్రాలు, తిరుమలగిరి మున్సిపాలిటీలో పలువురు జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేశారు. డా. కృష్ణ బంటు మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో* జిల్లా నాయకులు షేక్ రషీద్ ఖాన్, పులుసు నాగరాజు గౌడ్ జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్నారన్నారు.

**కీలక అంశాలు:**

1. గత 10 ఏళ్లుగా ప్రతిపక్ష పాత్ర పోషించిన యూనియన్ ప్రస్తుతం అధికారిక గుర్తింపుతో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతోంది. 2. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మన యూనియన్‌కు చెందినవారే.
3. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోగ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూడటమే లక్ష్యం.
4. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల జాబితా మండలాల వారీగా సిద్ధం చేసి మంత్రులు, అధికారులకు అందజేస్తాం. ఈ నెల 17వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు గడువు ఉందని, ఇంకా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టులు వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరబోయిన వెంకటేశ్వర్లు, వడ్లకొండ గంగాధర్, చింతలపాటి సుధాకర్, కే వెంకన్న, రహీం, రాములు నాయక్, చాంద్ పాషా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు పిలుపు

కలం వీరుల ఐక్యతే మన బలం

"జర్నలిస్టుల హక్కుల కోసం... సంక్షేమం కోసం...టీయూడబ్ల్యూజేఐజేయు అండ"*

ఇంకా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టు మిత్రులు వెంటనే జాయిన్ అవ్వండి

మీ సమస్యలు యూనియన్ దృష్టికి తీసుకెళ్లండి ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధిస్తాం

# ప్రజా పాలన,ప్రగతి ప్రణాళికలో స్టూడెంట్ అచీవ్మెంట్ ఎగ్జిబిషన్



**మధిర మే,13, వుదయం ప్రతినిధి,**

ప్రజా పాలన,ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల మూడవ రోజు కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల,మధిర లో స్టూడెంట్ అచీవ్మెంట్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవీంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకంగా రూపొందించిన స్టడీ ప్రాజెక్టులను, వివిధ రకాల సర్టిఫికెట్లను ప్రదర్శించి, వివిధ రంగాల్లోవారు సాధించిన విజయాలను వివరించారు. అనంతరం 2026,27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు పెంపొందించేందుకు, దోస్త్ రెండో దశ ప్రవేశాల నేపథ్యంలో డోర్ టు డోర్ క్యాంపెయినింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ ఎస్. ఇందిర, డాక్టర్ పి. సుజాత, డాక్టర్ వి. నాగరాజు, ఎం. హారిక, ఎస్. జ్యోతి, పి. మాధురి, పి. శ్రీనివాస్, షేక్ ఇమ్రాన్, పి. లక్ష్మీనారాయణ, కె. వెంకటేష్ తదితరులు, అలాగే నాన్,టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎస్.పి.నరసింహ తో కలసి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ**

**సూర్యాపేట మే:13(వుదయం)**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం ఆయన రామకోటి తండ, చివ్వెంల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, తహసిల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# గన్ని బ్యాగులు, హమాలీలను అందుబాటులో ఉంచాలి



**కొనుగోలు ప్రక్రియ సాఫీగా నిర్వహించాలి మొక్కజొన్న కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించరాదు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, మే 13 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియపై అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గన్ని బ్యాగుల నిల్వలు, హమాలీల అందుబాటు, గోదాముల సామర్థ్యం, రవాణా పరంగా తీసుకున్న చర్యల వివరాలను మార్క్‌ఫెడ్ డీఎంను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలకు సరిపడా గన్ని బ్యాగులు చేరేలా చర్యలు తీసుకోవాలని, అవసరానికి అనుగుణంగా హమాలీల సంఖ్యను పెంచాలని అధికారులను ఆదేశించారు.పంట అధికంగా వచ్చే కేంద్రాలను నిరంతరం తనిఖీ చేస్తూ, కొనుగోలు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా సాఫీగా జరిగేలా చూడాలని సూచించారు.వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, షెడ్లు, తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులకు సూచించారు.రవాణా, గోదాముల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొనుగోలు కేంద్రాల పనితీరు పట్ల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, పర్యవేక్షించాలన్నారు .ఈ సమావేశంలో డీఆర్‌డీవో భాస్కర్, మార్క్‌ఫెడ్ డీఎం చంద్రశేఖర్, ఆత్మ డీపీడీ విజయ శ్రీ,

డీసీఓ కోదండరాములు, డీఎంఓ రామకృష్ణ, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, ఏఎంవీఐ శ్వేత, ఇతర సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలి



**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం మే 13 (వుదయం ప్రతినిధి)**

జాప్యం లేకుండా ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు బుధవారం కాటారం మండలం కొత్తపల్లి, కాటారం వ్యవసాయ మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాప్యం లేకుండా దాన్యం కొనుగోలు చేపట్టాలని కొనుగోలు కేంద్రాల వద్ద తార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. రవాణా సమస్య ఉంటే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని

స్పష్టం చేశారు. రోజుకు రెండు లారీలు కొనుగోలు కేంద్రాలకు పంపాలని ఆదేశించారు కచ్చితమైన రిజిస్టర్లు ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేయాలని సూచించారు. అక్కడి నుండి మలహార్ మండలం కొండంపేట, కొయ్యూరు లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో దాన్యాన్ని శుభ్రపరచాలని తాలు, రాళ్లు ,మట్టి గుల్లలు లేని నాణ్యమైన ధాన్యాన్ని మిల్లులకు పంపించేందుకు రైతుల సహకరించాలన్నారు.

ప్యాడి క్లీనింగ్ పరికరాలు అందుబాటులో లేకపోతే మరొక చోట నుంచి తెప్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డిఆర్ఓ వసంత కుమారి, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్, వ్యవసాయ అధికారి బాబూరావు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు




**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి మే 13 (వుదయం విలేకరి)**

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు తెలిపారు.బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ప్రత్యేక విద్యా వారోత్సవాల రోజు వారి కార్యాచరణ కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులు, సర్పంచ్ లతో వర్క్ షాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పే దేవాలయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థ మీద పటిష్టమైన ఆలోచనతో ముందుకు వెళుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరగాలన్న లక్ష్యంతో ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలో ఒక ప్రాథమికోన్నత పాఠశాలను ఎంపిక చేసి సెమి రెసిడెన్షియల్ పాఠశాలలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పాఠశాలలల్లో ప్రీ ప్రైమరీ నుంచి ఇంటర్ ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి వసతి గృహల్లోని విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు పెంచినట్లు తెలిపారు. సర్పంచులు తమ తమ పరిధిలో గల పాఠశాలలను తనిఖీ చేసి విద్యాబోధన, మెనూ అమలును పరిశీలించాలని ఆయన సూచించారు. భవిష్యత్ తరాలను మంచి మార్గంలో నడిపించాల్సిన బాధ్యత మనందరిపైందని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ఆయన స్పష్టం చేశారు. ప్రైవేట్ కంటే ప్రభుత్వ వ్యవస్థ చాలా పటిష్టమైనదని, అనుభవజ్ఞులైనటువంటి ఉపాధ్యాయులు ఉన్నారని ఆయన తెలిపారు.

పాఠశాలల్లో క్రీడా స్థలాలు, కాంపౌండ్ వాల్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో లైబ్రరీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు పాఠనాశక్తిని పెంపొందించడమే కాకుండా ఉద్యోగాలు సాధనకు అవసరమైన

పుస్తకాలు అందుబాటులో ఉంచాలని అన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ విద్యార్థుల కొరకు ప్రభుత్వం చేస్తున్న ఖర్చు భవిష్యత్తుకు పెట్టుబడి అన్నారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వారం రోజుల పాటు వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రతి రోజు చేయాల్సిన కార్యక్రమాలను నిర్దేశించినట్లు తెలిపారు. విద్య మీద సర్పంచులు ఫోకస్ పెట్టి విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పన పనులు చేపట్టి పాఠశాలలను సుందరీకరణ చేసినట్లు తెలిపారు. జిల్లాలో యంగ్ ఇండియా మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఈ సంవత్సరం 10వ తరగతి, ఇంటర్ లో మంచి ఫలితాలు సాధించామని, విద్యార్థులను, ఉపాధ్యాయులను, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. విద్యార్థులు బాగా చదివి మన జిల్లాకు, రాష్ట్రానికి తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని ఆకాంక్షించారు. విద్యా వైద్యంపై ప్రభుత్వం ఎక్కువ ఫోకస్ పెడుతున్నట్లు ఆయన సూచించారు. ప్రతి పాఠశాలను ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

బడిబాట కార్యక్రమంలో విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని ఆయన తెలిపారు .ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్ఓ వసంతకుమారి, గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ అన్ని మండలాల ఎంఈఓలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



**ఇసుక సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నిజామాబాద్, మే 11 :**

ఇసుక రవాణా విషయంలో నిబంధనల ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన సోమవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మైనింగ్, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక రీచ్ లను. క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక కేటాయింపులు జరగాలని, ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత. సంబంధిత శాఖల అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. సాయంత్రం ఐదు గంటల తర్వాత ఇసుక వాహనాల రాకపోకలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించకూడదని కలెక్టర్ సూచించారు.

అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ అక్రమాలకు తావు లేకుండా చూడాలన్నారు. ఇసుక రీచ్ ల వద్ద టీజీఎండిసి అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా పాటించాలని అన్నారు.

ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, జవహర్ నవోదయ విద్యాలయం భవన సముదాయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక నిల్వలను నిర్దేశిత ఇసుక రీచ్ ల నుండి తరలించేందుకు కలెక్టర్ అనుమతించారు.

ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, మైనింగ్, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కాకుండా నాలా నిర్మించాలి



**- కూడా చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన వడ్డేపల్లి రైతులు**

**సుబేదారి, మే13 (వుదయం విలేకరి ) :**

ఫిల్టర్ బెడ్ నుండి వచ్చే నీటితో తమ పొలాలు సాగు చేయకుండా ఎప్పుడు తుంగ మొలచి ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వడ్డేపల్లి రైతులు, మాజీ కార్పొరేటర్ ఏనుకొంటి నాగరాజు ఆధ్వర్యంలో కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి ని కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ ప్రాంతంలో తమ పొలాల్లోకి నిత్యం నీరు చేరి సాగు చేయకుండా తుంగ మొలచి తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తున్నాయని, ఫిల్టర్ బెడ్ ముందు ఉన్న 60 ఫీట్స్ రోడ్డులో కల్వర్టుకు మార్కింగ్ చేసి నాలా నిర్మించి సన్న కారు రైతులమైన తమ బాధలను దూరం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కటకం కిషన్, వీరన్న, రామ్మూర్తి , మహేందర్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్యగర్ పీఎం కుసుమ్ పథకాలపై అవగాహన సదస్సు



**గూడూరు మే 13 (వదయం ప్రతినిధి):-**

గూడూరు గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాల్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా మేనేజర్ టీజీ రేడుకో గంధం రాజేందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ గంధం రాజేందర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇండ్ల కప్పుల పైన సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకొని సూర్య శక్తిని విద్యుత్ శక్తిగా మార్చిడిచేసుకొని స్వయముగా విద్యుత్ శక్తిని ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న పీఎం సూర్యా గర్ యోజన కింద ఒక కిలో వాట్లా కు 30 వేల రూపాయలు రెండు కిలో వాట్లకు కు 60 వేల రూపాయలు మూడు కిలో వాట్లకు 70 వేల రూపాయలు సబ్సిడీ ఉంటుందని తెలిపినారు. రైతులు తమ భూములలో పీఎం కుసుం పథకంలో సోలార్ విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేసుకొని ఆదాయము పొందవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమములో గూడూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశంలో ఎమ్మెల్యే



**భూపాలపల్లి మే 13 (వుదయం విలేకరి)**

భూపాలపల్లి నియోజకవర్గంలోని పుల్లూరి రామయ్యపల్లి గ్రామ 10వ వార్డులో అమ్మనవేణి రామ, మాతేరి రమ్య తోపాటు ఘనపూర్ మండలం మైలారం గ్రామానికి చెందిన దేశవేణి మమత - పాపారావు కుటుంబాల ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమం, పేద కుటుంబాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు.

మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# కాటారం ఆర్డిఓ బాధ్యతలు స్వీకరించిన డి రవీందర్



**కాటారం మే 13(వుదయం ప్రతినిధి)**

కాటారం ఆర్డిఓ బాధ్యతలు స్వీకరించిన డి రవీందర్ బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆర్డిఓ రవీందర్ కు శుభాకాంక్షలు తెలియచేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఆర్డిఓ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యతల మేరకు ప్రజలకు సేవలు అందించేందుకు విధులు నిర్వహిస్తానని తెలిపారు.

# విద్యార్థులకు సన్మానం




**జయశంకర్ భూపాలపల్లి మే 13(వుదయం జిల్లా ప్రతినిధి)**

భూపాలపల్లి ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇటీవల ప్రకటించిన పదవ తరగతి. ఫలితాలలో 500 పైగా మార్కులు సాధించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులైన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులకు బుధవారం సేవా రత్న నేషనల్ అవార్డు గ్రహీత బీసీ నాయకులు భీమనాథుని సత్యనారాయణ వారి తల్లిదండ్రులు కీర్తిశేషులు కామ్రేడ్ భీమనాథుని ఉప్పలయ్య రాధమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు ఘనంగా సన్మానించి ప్రోత్సాహకంగా.ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు అందించడం జరిగింది

ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధాన ఉపాధ్యాయురాలు లక్ష్మీ ప్రసన్న ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# భగీరథ వ్యవహారంపై నిజాలు బయటపెట్టాలి.. బాధితురాలికి న్యాయం చేయాలి

అధికార అహంకారంతో కేసును దాచిపెట్టొద్దు.. భగీరథపై వెంటనే చర్యలు తీసుకోండి

చట్టం ముందు అందరూ సమానమే.. భగీరథపై కూడా అదే చట్టం అమలు చేయాలి



**ముషీరాబాద్,మే 13(వుదయం)**
ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కావడిగూడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ అధ్యక్షుడు సంతోష్ కుమార్ మాట్లాడుతూ..."మైనర్ బాలికపై పోక్సో చట్టం కింద కేసు నమోదైనప్పటికీ, కేంద్ర మంత్రి కుమారుడు అనే కారణంతో నిందితుడిపై చర్యలు ఆలస్యం కావడం అత్యంత దురదృష్టకరం. సాధారణ వ్యక్తి అయితే వెంటనే అరెస్ట్ చేసి మీడియా ముందుకు తీసుకొచ్చే పోలీసులు, రాజకీయ నాయకుల కుటుంబాల విషయంలో మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
పోక్సో చట్టం అనేది చిన్నారుల రక్షణ కోసం రూపొందించిన కఠినమైన చట్టం. అలాంటి చట్టం కింద కేసు నమోదైతే ఎవరైనా సరే చట్టం ముందు సమానమే కావాలి. అధికార పార్టీ, ప్రతిపక్షం అనే తేడా లేకుండా పోలీసులు వెంటనే నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితుడిని అరెస్ట్ చేయాలి.బీజేపీ నాయకులు మహిళల భద్రత గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతుంటారు. కానీ తమ కుటుంబ సభ్యులపై ఆరోపణలు వచ్చినప్పుడు మాత్రం నోరు మెదపడం లేదు. ఇది ద్వంద్వ వైఖరి కాదా? మహిళల గౌరవం, చిన్నారుల భద్రతపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి.ఒకవేళ బండి భగీరథ ఎలాంటి తప్పు చేయలేదని చెబితే, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్దకు వచ్చి ప్రజల ముందు ప్రమాణం చేయాలి లేకపోతే యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా ఒట్టు పెట్టాలి. నిజం తమవైపు ఉంటే ప్రజలకు స్పష్టంగా చెప్పే ధైర్యం చూపాలి. లేనిపక్షంలో నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి బండి సంజయ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. చట్టం ముందు అందరూ సమానమనే నమ్మకం ప్రజల్లో కలగాలంటే రాజకీయ ప్రభావం లేకుండా చర్యలు తీసుకోవాలి.
ధర్మ సమాజ్ పార్టీ తరపున మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాం — పోక్సో కేసులో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు లేకుండా వెంటనే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ జరిపి బాధితురాలికి న్యాయం చేయాలి.
లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం."కార్యక్రమంలో ముషీరాబాద్ అధ్యక్షుడు గూడపర్తి సంతోష్,ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, కమిటీ నాయకులు సాయి గోపాల్ పాల్గొన్నారు

# బండి భగీరత్ ను అరెస్టు చేయాలి

**సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కాశీనాథ్**
**పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ**



**నారాయణపేట టౌన్ మే13 (వుదయం ప్రతినిధి)**
బేటి పడావో బేటి బచావో అని నిత్యం మాట్లాడే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కే కాశీనాథ్, పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మైనర్ బాలిక విషయంలో బండి భగీరథ చేసిన తప్పులు బండి సంజయ్ కప్పి పుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఇప్పుడు దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బండి సంజయ్ కొడుకు బండి భగీరథ 17 సంవత్సరాల అమ్మాయిని వేధించడం, ఇబ్బందులకు గురి చేయడం, బలవంతంగా అత్యాచారానికి పాల్పడడం జరిగిందని బాధితులు పోలీసుల చుట్టూ తిరుగుతున్న వారిని పట్టించుకోవడం లేదన్నారు. పోక్సో కేసు నమోదు చేసి నాలుగు రోజులు అవుతున్నా నిందితున్ని అరెస్టు చేయడం లేదన్నారు. నిందితుని తరపున కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ ఉండటంతో, స్వయాన బండి సంజయ్ కొడుకు కావడంతో నిందితుని అరెస్టు జాప్యం అవుతుందన్నారు. బండి సంజయ్ కొడుకు బండి భగీరథ ఈ రకమైన అత్యాచారానికి పాల్పడడం మంచి పద్ధతి కాదని దీనిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీగా ,ప్రగతిశీల మహిళా సంఘం తీవ్రంగా ఖండించారు.
బిజెపి పార్టీ బాధ్యతగా బండి సంజయ్ తో దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని బండి సంజయ్ నోటిని కట్టడి చేసి మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా మహిళలపై అనేక రకాల వేధింపులు అత్యాచారాలు బెదిరింపులు జరుగుతున్న దాంట్లో ప్రజా ప్రతినిధులు ఉన్న పోలీసులు పాలకవర్గం పట్టించుకోవడం లేదన్నారు.
దీంతో కేసులు నీరుగారి పోతున్నాయని బాధితులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బాధితులకు న్యాయం చేసి బండి భగీరథ్ ను వెంటనే అరెస్టు చేయాలన్నారు.
బండి సంజయ్ మంత్రి పదవిని తొలగించి బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు.

# ట్రాఫిక్ పోలీసులకు చలువ కళ్లద్దాలు పంపిణీ చేసిన జిల్లా ఎస్పీ




నారాయణపేట టౌన్ మే 13(వుదయం ప్రతినిధి)జిల్లాలో పెరుగుతున్న ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ పోలీసులకు జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం చలువ కళ్లద్దాలను పంపిణీ చేశారు. ప్రజల భద్రత కోసం రహదారులపై నిరంతరం సేవలందిస్తున్న ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసుల ఆరోగ్యం కూడా ముఖ్యమని పేర్కొంటూ, ఎండల సమయంలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బయట విధులు నిర్వర్తించే పోలీసు లు, ప్రభుత్వ ఉద్యోగులు, అలాగే సాధారణ ప్రజలు కూడా ఎండల ప్రభావం నుంచి రక్షణ పొందేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవా లని తెలిపారు. తగినంత నీరు తాగడం, తలకు రక్షణ కల్పించడం, అవసరమైతే చలువ కళ్లద్దాలు ఉపయో గించడం వంటి జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్ పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఎస్పీ గారు స్పష్టం చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్ బెల్ట్ లేకుండా కార్లు నడ పడం, అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామ ని హెచ్చరించారు.ముందుగా ప్రతి పోలీస్ అధికారులు, సిబ్బంది ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి ప్రజలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.గత కొన్ని రోజు లుగా జిల్లాలో అరయవ్, అలైవ్ కార్యక్రమం ద్వారా ప్రజలకు, వాహనదారులకు విస్తృతంగా రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మని తెలిపారు. ఇకపై ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నిబంధనలు పాటించ డం ద్వారా ప్రాణాలను కాపా డుకోవచ్చని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్,ఆర్ ఐ.విజయభాస్కర్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య, ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక



**ముగ్గురి ప్రమాణ స్వీకారం.. హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్**
**సిద్ధిపేట /హుస్నాబాద్, మే 13 (వుదయం ప్రతినిధి)**
హుస్నాబాద్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యుల ఎన్నిక ప్రక్రియ బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముగిసింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎక్స్ అఫిషియో సభ్యునిగా హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో ఓటింగ్ ప్రక్రియ నిర్వహించగా, చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ మరియు కౌన్సిలర్లు పాల్గొన్నారు.మొత్తం నాలుగు స్థానాలకు గాను ముగ్గురు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు: పున్న లావణ్య, భూక్యా సరోజన మహమ్మద్ హసన్ లాల్ఎన్నికైన ముగ్గురు సభ్యులతో మున్సిపల్ కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ నూతన సభ్యులను శాలువాలతో సత్కరించి, అభినందనలు తెలిపారు. కాగా, ఒక స్థానానికి సంబంధించి కౌన్సిలర్ల మధ్య భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో ఆ ఒక్క సభ్యుని ఎన్నికను ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.కొత్తగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యులు కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మున్సిపాలిటీకి మంచి పేరు తెచ్చేలా పని చేయాలి. ముఖ్యంగా అన్ని వార్డుల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి. పాతవి పూర్తయితేనే మరిన్ని కొత్త ఇళ్లు మంజూరవుతాయి.
ఒక పెండింగ్ స్థానంపై అందరిలో ఏకాభిప్రాయం సాధించిన తర్వాత భర్తీ చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటు అభినందనీయం



**కంది వుదయం**
సంగారెడ్డి రూరల్ ఎస్సై మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామపంచాయతీ నిధులతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని తెలిపారు. ఈ కెమెరాల ఏర్పాటు వల్ల గ్రామంలో దొంగతనాలు తగ్గే అవకాశం ఉందని అన్నారు. కంది మండలం చిమ్లాపూర్ గ్రామంలో సుమారు రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 42 సీసీ కెమెరాలను బుధవారం ప్రారంభించారు. గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఈ చర్య ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణగౌడ్, ఉపసర్పంచ్ మోతీలాల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలి

**ఘనంగా 'విద్యా వారోత్సవాలు' – 3వ రోజు గ్రామ స్థాయి విద్యా సహాయ సదస్సు**
**మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్ పిలుపు**
**గజ్వేల్, మే 13 (వుదయం ప్రతినిధి)**




ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల యాక్షన్ ప్లాన్ విద్యా వారోత్సవాలు గజ్వేల్‌లో ఉత్సాహంగా సాగుతున్నాయి. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం ఆధ్వర్యంలో బుధవారం ఐఓసీ భవనంలో మూడవ రోజు కార్యక్రమం గ్రామ స్థాయి విద్యా సహాయ సదస్సు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గంగిశెట్టి చందన రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదస్సులో ప్రధానంగా చర్చించిన అంశాలు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని, మధ్యలోనే చదువు మానేసిన వారిని గుర్తించి తిరిగి విద్యా సంస్థల్లో చేర్పించాలని నిర్ణయించారు. డిగ్రీ కళాశాలల్లో ప్రవేశపెట్టిన పరిశ్రమ ఆధారిత నైపుణ్యాభివృద్ధి కోర్సుల విశిష్టతను పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మురళీధర్ వివరించారు. ప్రభుత్వ కళాశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, ఉపాధి అవకాశాల గురించి సర్పంచ్‌లకు, అధికారులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినుల అడ్మిషన్లను పెంచేందుకు గ్రామ స్థాయి ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిత అబ్రహం కోరారు.
ఈ సందర్భంగా కళాశాల విద్యా సౌకర్యాలతో కూడిన పాంప్లెట్లను అందరికీ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్‌లు, విద్యాశాఖ అధికారులు, వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.నియోజకవర్గ అభివృద్ధిలో విద్యావంతులైన మహిళల పాత్ర కీలకమని సభలో వక్తలు అభిప్రాయపడ్డారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లోపాలను అధిగమించాలి

నిర్వహణ లోపంతో ఓపీఎంఎస్ లో తీవ్ర జాప్యం

ధాన్యం కొనుగోలులో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



**గద్వాల మే 13 (వుదయం ప్రతినిధి)**
ధాన్యం కొనుగోలు ప్రక్రియలో లోపాలను అధిగమించాలని, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. మొక్కజొన్న, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రవాణా నిర్వహణ, పర్యవేక్షణ వ్యవస్థలపై బుధవారం కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద నిరంతరం అందుబాటులో ఉండాలని, కొనుగోలు, రవాణా ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు.
రైతుల నుంచి ఎటువంటి అదనపు వసూళ్లు జరగకుండా చూడాలని, అక్రమాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ట్యాబ్ ఎంట్రీలు, రిజిస్టర్ల నిర్వహణ లేకపోవడం, మిల్లులను కేటాయించక పోవడం వంటి సమస్యలతో ఓపిఎంఎస్ లో తీవ్ర జాప్యం జరిగి రైతులకు సకాలంలో డబ్బులు రావడం లేదన్నారు. కొన్ని మిల్లులకే అధిక కేటాయింపులు చేస్తూ, మిగిలిన మిల్లులకు సరైన కేటాయింపులు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్ సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రతి ఏటా ధాన్యం కొనుగోలు ప్రక్రియ జరుగుతున్నప్పటికీ లోపాలను అధిగమించకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. మొక్కజొన్న కొనుగోలు విషయంలోనూ అవకతవకలకు చోటు లేకుండా పర్యవేక్షణ చేసేందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, నిరంతరం కేంద్రాలను పర్యవేక్షించా లన్నారు. నిర్లక్ష్యం వహించే వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధుమోహన్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, పౌర సరఫరాల శాఖ జిల్లా అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, డీఏవో వీరప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఐకెపి ఉద్యోగులపై కలెక్టర్ చర్యలు



**ఇద్దరు సస్పెన్షన్, ఒకరికి మెమో జారీ**
**గద్వాల మే 13 (వుదయం ప్రతినిధి)**
గద్వాల మండలం తెలుగోనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణను పట్టించుకోని పలువురు ఐకెపి ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగోనుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహణ లోపాలను గమనించారు. దాంతో వివోఏ అలివేలును, సిసి రంగన్నను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అలాగే ఏపీఎం దేవానందం కు మెమో జారీ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఎంతో సీరియస్ గా ఉందని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బంది పెట్టే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.

# కంది మండలంలో నక్కగాగు పరిశీలన



**కంది వుదయం.**
కంది మండలంలో బ్యా తోల్, చిద్రూప,నక్కగాగు పరిస్థితిపై అధికారులు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్.ఆర్.ఓతో కలిసి నీటిపారుదల శాఖ అధికారులు మరియు సహాయ సాంకేతిక మేనేజర్ ప్రత్యక్షంగా స్థలాన్ని పరిశీలించారు. వా గులో జరుగుతున్న ఇసుక ఫిల్టర్ నిర్వహణ పనులను సమగ్రంగా తనిఖీ చేశారు.
ఈ తనిఖీలో భాగంగా, అనుమతి లేకుండా లేదా నిబంధనలు పాటించకుండా ఇసుక ఫిల్టర్లను నిర్వహిస్తున్న 13 మంది వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. వారిపై బాండ్ బుక్ చేయాలనే ఉద్దేశంతో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసులు పంపించారు.
అదేవిధంగా, సంబంధిత పట్టాదారులపై కూడా నోటీసులు జారీ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.
ఈ చర్యలతో గాగు పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాలను అరికట్టడమే లక్ష్యమని తెలిపారు.

# మైనర్ బాలికపై లైంగిక దాడి

**తాండూర్ వుదయం ప్రతినిధి మే 13:** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం బషీరాబాద్ మండలం పరిధిలోని ఓ గ్రామంలో మైనర్ బాలికపై లైంగిక దాడి పోలీసులు గ్రామస్తులు , కథనం మేరకు మానవత్వం మంటగలిసేలా ఓ యువకుడు మైనర్ బాలికపై అఘాయిత్యానికి ఒడిగట్టాడు ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.గ్రామానికి చెందిన రమణి నరేష్ (25), తండ్రి నర్సిములు, అదే గ్రామంలో ఉంటున్నాడు. బాధితురాలు తన నానమ్మ ఇంటి ముందు ఆడుకుంటున్న సమయంలో, నిందితుడు ఆమెపై కన్నేశాడు.
ఎవరూ లేని సమయం చూసి చిన్నారిని మభ్యపెట్టి సమీపంలోని ఒక పాడుబడిన ఇంట్లోకి తీసుకెళ్లాడు.
అక్కడ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డదాని బాలిక కుటుంబ సభ్యులు పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బషీరాబాద్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నిందితుడు రమణి నరేష్‌పై హత్య మరియు హత్యాచారం చేసాడని నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు సమాచారం.
మైనర్ బాలికపై హత్యాచారం చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించి, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలి






**కరీంనగర్ మే 13 (వుదయం ప్రతినిధి)**
:బక్రీద్ పండుగను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకునేలా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు.బక్రీద్ పండుగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో పాటు ముస్లిం మత పెద్దలతో బుధవారం సాయంత్రం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, జిల్లా స్థాయి అధికారులు, ముస్లిం మత పెద్దలు, కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. పండుగ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ముస్లిం మత పెద్దల సూచనలు, సలహాలను స్వీకరించి అధికారులకు పలు దిశానిర్దేశాలు చేశారు. బక్రీద్ నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈద్గాల వద్ద అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు నమాజ్ సమయంలో విద్యుత్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు."పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ" బక్రీద్ పండుగ సందర్భంగా అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నగరంలో పూర్తి స్థాయి బందోబస్తు నిర్వహిస్తూ పండుగను సామరస్య వాతావరణంలో నిర్వహించుకు నేలా చర్యలు తీసుకుంటున్నా మని పేర్కొన్నారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ డి శ్రీనివాస్ రెడ్డిఅడిషనల్ డీసీపీ వెంకటరమణ ఆర్డీవోలు కే మహేశ్వర్ రమేష్ బాబు, జిల్లాస్థాయి అధికారులు
ముస్లిం మత పెద్దలు కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో టీయూడబ్ల్యూజే-ఐజేయు సభ్యత్వ నమోదు జోరు...

**10 ఏళ్లు ప్రతిపక్ష పాత్ర... ఇప్పుడు అధికారిక గుర్తింపుతో పోరాటం": కృష్ణ బంటు**
**అక్రిడిటేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలే లక్ష్యం... మే 17 వరకు గడువు**
**సూర్యాపేట, మే :13(వుదయం)**
సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ టీయూడబ్ల్యూజేఐజేయు సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగుతోందని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణ బంటు తెలిపారు.జిల్లాలోని 23 మండలాల్లో గత వారం రోజులుగా యూనియన్ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం అరవపల్లి, నాగారం మండల కేంద్రాలు, తిరుమలగిరి మున్సిపాలిటీలో పలువురు జర్నలిస్టులకు సభ్యత్వాలు అందజేశారు. డా. కృష్ణ బంటు మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు కొణిజేటి సత్యనారాయణ మార్గదర్శకత్వంలో, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో* జిల్లా నాయకులు షేక్ రషీద్ ఖాన్, పులుసు నాగరాజు గౌడ్ జిల్లా వ్యాప్తంగా పర్యటిస్తున్నార న్నారు. కీలక అంశాలు: 1. గత 10 ఏళ్లుగా ప్రతిపక్ష పాత్ర పోషించిన యూనియన్ ప్రస్తుతం అధికారిక గుర్తింపుతో జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతోంది. 2. రాష్ట్రవ్యాప్తంగా మెజారిటీ అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మన యూనియన్‌కు చెందినవారే.3. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, వీడియోగ్రాఫర్లు, ఫోటోగ్రాఫర్లకు అక్రిడిటేషన్ కార్డులు అందేలా చూడటమే లక్ష్యం.4. ఇళ్ల స్థలాలు రాని జర్నలిస్టుల జాబితా మండలాల వారీగా సిద్ధం చేసి మంత్రులు, అధికారులకు అందజేస్తాం. ఈ నెల 17వ తేదీ వరకు సభ్యత్వ నమోదుకు గడువు ఉందని, ఇంకా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టులు వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బైరబోయిన వెంకటేశ్వర్లు, వడ్లకొండ గంగాధర్, చింతలపాటి సుధాకర్, కే వెంకన్న, రహీం, రాములు నాయక్, చాంద్ పాషా, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కృష్ణబంటు పిలుపు కలం వీరుల ఐక్యతే మన బలం "జర్నలిస్టుల హక్కుల కోసం... సంక్షేమం కోసం...టీయూడబ్ల్యూజే ఐజేయు అండ"* ఇంకా సభ్యత్వం తీసుకోని జర్నలిస్టు మిత్రులు వెంటనే జాయిన్ అవ్వండి మీ సమస్యలు యూనియన్ దృష్టికి తీసుకెళ్లండి ఐక్యంగా ఉంటేనే హక్కులు సాధిస్తాం జర్నలిస్టుల గొంతుక... టీయూడబ్ల్యూజేఐజేయు

# రైతుల ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలి

**★ వంగర ధాన్యం కొనుగోలు కేంద్రం, రైస్‌మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**



**హనుమకొండ /భీందేవరపల్లి/ ఎల్కతుర్తి 13 మే 13(వుదయం ప్రతినిధి) :**
గ్రామ సమైక్య సంఘాల ద్వారా నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ శ్రీమతి చాహత్ బాజ్‌పాయ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఎల్కతుర్తి మండలంలోని వంగర గ్రామంలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎన్. రవి వంగర గ్రామంలో ఇప్పటివరకు 3,500 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సేకరించి రైస్‌మిల్లులకు తరలించినట్లు కలెక్టర్ కు వివరించారు. ఇంకా సుమారు 15 లారీల వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని వేగంగా మిల్లర్లకు పంపించి, రైతుల ఖాతాల్లో సంబంధిత మొత్తాలను జమ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాణిక్యపురి వెంకటేశ్వర రైస్‌మిల్లును పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు చేరుతున్న ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా సేకరిస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు. అలాగే ఎఫ్‌సీఐ గోదాములకు ధాన్యం తరలింపు విధానంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.రైతులకు ఎటువంటి నష్టం కలగకుండా ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, మిల్లర్లు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత యాజమాన్యానికి సూచించారు.అనంతరం ఎల్కతుర్తి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మక్కల కొనుగోలు కేంద్రాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. మక్కల కొనుగోళ్లు సజావుగా జరిగేలా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ మేన శీను, జిల్లా సివిల్ సప్లై అధికారి వాజిద్ అలీ, డిసిఓ సంజీవ రెడ్డి, డిసిసిబి సీఈఓ వజీర్ సుల్తాన్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

**ప్రింటింగ్ ప్రెస్ లను తనిఖీ చేసిన తహశీల్దార్ జ్యోతి**



అయిజ మే 13(వృదయం ప్రతినిధి)ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు డూప్లికేట్ సర్టిఫికెట్లు, రబ్బర్ స్టాంపులు తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని అయిజ తహశీల్దార్ జ్యోతి ప్రింటింగ్ ప్రెస్ యజమానులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని పలు ప్రింటింగ్ ప్రెస్ లు, నెట్ సెంటర్లు, ఆన్లైన్ సర్వీస్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రింటింగ్ ప్రెస్ యజమానులకు పలు సూచనలు చేశారు. ప్రధానంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా అనర్హులు లబ్ధి పొందేందుకు పెళ్లి పత్రికలు ముద్రిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. అలాగే అధికారుల సంతకాలు ఫోర్జరీ చేస్తూ నకిలీ రబ్బర్ స్టాంపులు తయారు చేస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయన్నారు. నెట్ సెంటర్, ఆన్లైన్ సర్వీస్ కేంద్రాల నిర్వాహకులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు ఉంటాయన్నారు. అనంతరం తహసిల్దార్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆదేశంతో తనిఖీలు నిర్వహించామని చెప్పారు. ఆమె వెంట ఆర్ఐ రజినీకాంత్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది జ్యోతి, నరసింహ,



# రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండిడికేవై దోహదం

**పీఎంఓ డైరెక్టర్ రేగు**

అలంపూర్ మే 13 (వృదయం ప్రతినిధి) రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండీడికేవై దోహదపడుతుందని పీఎంవో డైరెక్టర్ రేగు అన్నారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా పియంఓ డైరెక్టర్ రేగు, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్ డెవలప్మెంట్ శ్రీకాంత్ బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఉండవల్లి మండలం మెన్నిపాడు గ్రామంలో, పైపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలు, వడ్డేపల్లి మండలం జిల్లేడు దీన్నె గ్రామంలో అంజీర, దానిమ్మ తోటలను సందర్శించి రైతులకు వివిధ సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి అక్బర్, డివిజనల్ ఉద్యాన అధికారులు రాజశేఖర్, ఇమ్రాన, మహేష్ ,

# జూన్ 02 నాటికి పి ఆర్ సి అమలు చేయాలి

**ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకట రెడ్డి**



గద్వాల మే 13 (వృదయం ప్రతినిధి) జూన్ 2 నాటికి ఉద్యోగుల పిఆర్సీ నివేదికను ప్రభుత్వం తీసుకొని పి.ఆర్.సి అమలు చేయాలని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం గద్వాల పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ లో గల విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ జూన్ 2 నాటికి పి ఆర్ సి రిపోర్ట్ చెప్పించుకోవాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ రోజు జూన్ 2 నాడు పీఆర్సి నివేదికను మాజీ ఐఏఎస్ అధికారి శివశంకర్ ద్వారా రిపోర్టు తెప్పించుకుని రిటైర్డ్ఉద్యోగస్తులకు పి ఆర్ సి అమలు చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల హెల్త్ కార్డులు జూన్ 1 నాటికి అమలు అయ్యే విధంగా పంపిణీ జరిగే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో తమ సంఘం 2.5 లక్షల మంది సభ్యులు గల అతి పెద్ద సంఘమని ఎల్లప్పుడూ ప్రభుత్వానికి అండగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వంద రోజులలో రూ. 6000 కోట్లు బకాయలు ఇస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. మొదటి ప్రాధాన్యత జిపిఎఫ్, లీవ్ ఎన్కాష్మెంట్, గ్రాట్యుటీ లలో మొదట రిటైర్డ్ వాళ్లకు టోకెన్ సీనియారిటీ ప్రకారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వెంకట్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎం లక్ష్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి చక్రధర్, అసోసియేట్ అధ్యక్షులు బాలకిషన్ రావు, ఆర్థిక కార్యదర్శి బిసి రెడ్డి,అలంపూర్ ఉ ఒడవల్లి ఐజ మండల యూనిట్ అధ్యక్ష కార్యవర్గ సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మితిమీరిన లోడ్‌తో ఎద్దుల అక్రమ రవాణా..

**పుల్లూరు టోల్ ప్లాజా చెక్‌పోస్ట్ వద్ద పట్టివేత**



అలంపూర్ మే 13 (వృదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లాలోని ఉండవెల్లి మండల పరిధిలోని పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర చీఎ-44 పై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద పోలీసులు నిరంతర వాహన తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం సాయంత్రం సుమారు 6 నుండి 7 గంటల సమయంలో అనుమానాస్పదంగా వెళు_న్న ాా39 ఖఖ 6629 నంబర్ గల ఐజవీ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. తనిఖీలలో వాహనంలో 12 ఎద్దులను కిక్కిరిసే విధంగా, మితిమీరిన లోడ్‌తో పశువులకు తీవ్ర ఇబ్బంది కలిగేలా తరలిస్తున్నట్లు గుర్తించారు. పోలీసుల విచారణలో ఈ ఎద్దులను షాద్‌నగర్ సమీపంలోని సర్దార్ నగర్ సంతలో కొనుగోలు చేసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లాకు తరలిస్తున్నట్లు తెలిసింది. ఈ ఘటనపై అనంతపూర్‌కు చెందిన భాషా, రాము, కంబయ్య తదితరులపై ఉండవెల్లి ఎస్సై ఆర్. శేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా, జంతు హింసకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# ఖరీఫ్ నాటికి ఆర్ డి ఎస్ కాలువ క్లీన్

**ఎస్ఈ రహీముద్దీన్**



అలంపూర్ మే 13 (వృదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా మానవపాడు మండల రైతులు బుధవారం ఆర్ డి ఎస్ ఎస్ఈ మొహమ్మద్ రహీముద్దీన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. డి-30 కాలువలో పేరుకుపోయిన పూడిక, ముళ్ల పొదలను తొలగించి, మరమ్మతులు చేపట్టాలని కోరారు. దీనిపై ఎస్ఈ సానుకూలంగా స్పందిస్తూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే పూడిక తీయించి, రైతులకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజేంద్రప్రసాద్, టీఎస్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ సతీష్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, సాయిబాబా, నాగశేషి, వజ్ర, లింగేశ్వర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి పట్టణంలో విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక.





ఇబ్రహీంపట్నం, మే 13 (వృదయం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లో విద్యుత్ వినియోగదారుల (ఎఫ్ ఎ సి ) (సి జి ఆర్ ఎఫ్ 2) నిజామాబాద్ జిల్లా ఫోరం చైర్మన్, ఇంచార్జ్ అధికారి సలంద్ర రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి జిల్లాలలో విద్యుత్ వినియోగ దారుల ఫోర ం పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని . పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఏదైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని, అధికారులు స్పందించని యెడల సమస్యలు ఉంటే ఈ విద్యుత్ వినియోగదారు పరిష్కార వేదిక ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తద్వారా తక్షణమే ఫిర్యాదుకు తగిన పరిష్కారం లభిస్తుందని ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆన్లైన్లో కూడా ఫిర్యాదులు చేయవచ్చని ఆన్లైన్ ఫిర్యాదులను కూడా స్వీకరించి సత్వర పరిష్కార నికి కృషి చేస్తామని అంతేకాకుండా టోల్ ఫ్రీ నెంబర్ (1912) లో కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఇటువంటి ఫోరం కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో షేర్ల సత్యనారాయణ, మగ్రిపల్లి రాజా గౌడ్, ఏఈ రవి, సాంబమూర్తి, కార్యాలయం సిబ్బంది, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు. ఎ సి ) (సి జి ఆర్ ఎఫ్ 2) నిజామాబాద్ జిల్లా ఫోరం చై ర్మన్ ఇంచార్జ్ అధికారి సలంద్ర రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి నెల ప్రతి జిల్లాలలో విద్యుత్ వినియోగ దారుల

ఫోరం పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని . పట్టణ ప్రజలే కాకుండా గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా ఏదైనా విద్యుత్ సమస్యలు ఉన్నట్లయితే విద్యుత్ కార్యాలయంలో సంప్రదించాలని అధికారులు స్పందించని యెడల సమస్యలు ఉంటే ఈ విద్యుత్ వినియోగదారు పరిష్కార వేదిక ఫోరంలో నేరుగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. తద్వారా తక్షణమే ఫిర్యాదుకు తగిన పరిష్కారం లభిస్తుందని ఏదైనా ఫిర్యాదులు ఉంటే ఆన్లైన్లో కూడా ఫిర్యాదులు చేయవచ్చని ఆన్లైన్ ఫిర్యాదులను కూడా స్వీకరించి సత్వర పరిష్కార నికి కృషి చేస్తామని అంతేకాకుండా టోల్ ఫ్రీ నెంబర్ (1912) లో కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఇటువంటి ఫోరం కార్యక్రమంలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో షేర్ల సత్యనారాయణ, మగ్రిపల్లి రాజా గౌడ్, ఏఈ రవి, సాంబమూర్తి, కార్యాలయం సిబ్బంది, ఫిర్యాదుదారులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి మార్కెట్ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**రైతుల సమస్యలు తెలుసుకుని అధికారులకు ఆదేశాలు**



పెద్దపల్లి, మే 13: (కరెస్పాండెంట్ న్యూస్) పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ సందర్శించి రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంలో ధాన్యం తూకం విధానం, కొనుగోలు ప్రక్రియ, నిల్వ సౌకర్యాలపై రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను విన్న ఎంపీ సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా మార్కెటింగ్ అధికారిని ప్రశ్నించిన ఎంపీ, రైతుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం ఎందుకు జరుగుతోందో ఆరా తీశారు. మార్కెట్ యార్డులో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించి, పారదర్శక తూకం విధానం అమలు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేసి రైతులు ఇబ్బందులు పడకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు న్యాయం జరగడం తమ ప్రాధాన్యత అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు.

# ధర్మపురి కోర్టు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా జాజాల రమేష్



?ధర్మపురి,మే13(వృదయం ప్రతినిధి): ధర్మపురి జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టుకు లీగల్ ఎయిడ్ కౌన్సిల్‌గా నేరేళ్ల గ్రామా నికి చెందిన న్యాయవాది జాజాల రమేష్ నియమితులయ్యారు. తెలంగాణ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా ప్రధాన న్యాయ మూర్తి,జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్‌పర్సన్ సి.రత్న పద్మావతి ఈ నియామక ఉత్త ర్వులను జారీ చేశారు. న్యాయ వాదిని నియమించుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు, అట్ట డుగు వర్గాల వారికి అండగా నిల వడమే ఈ నియామకం ముఖ్య ఉద్దేశమని కోర్టు వర్గాలు తెలిపా యి.

అర్హులైన వారు లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ద్వారా ఉచితంగా న్యాయ సలహాలు, సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రభుత్వం కల్పించే ఈ అవకాశాన్ని బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రమేష్ నియామకం పట్ల పలువురు న్యాయవాదులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.


# నీట్ పరీక్ష అవకతవకలపై ఆర్టీఐ నాయకుల ఆగ్రహం

**విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్**



మల్హర్‌రావు, మే 13: (వృదయం ప్రతినిధి)నీట్ పరీక్ష నిర్వహణలో జరుగుతున్న అవకతవకలు, విద్యార్థులకు జరుగుతున్న అన్యాయంపై ఆర్టీఐ మల్హర్‌రావు మండల కన్వీనర్ బండి సుధాకర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడిచర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాశిపేట పోచయ్య, ఇందారపు దావిద్ రాజ్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఎన్నో కష్టాలు పడి రాత్రింబవళ్లు చదివినా, పరీక్షల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీట్ పరీక్షను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థుల శ్రమ వృథా కాకుండా వెంటనే జోక్యం చేసుకుని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. "విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి -- ప్రతిభకు న్యాయం చేయాలి" అంటూ నాయకులు నినాదాలు చేశారు.

### కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఆలయంలో వైభవంగా నిర్వహించిన పెద్ద జయంతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి.



మే 13 మల్యాల ( వృదయం ప్రతినిధి )జగిత్యాల జిల్లా మల్యాల మండలం ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు పెద్ద జయంతి సందర్భంగా అంజన్న దీక్షాపరుల మాలవిరమణ కార్యక్రమం కోసం ఉత్సవ మూర్తిని దీక్ష మండపానికి తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఉత్సవాలు పూర్తికావడంతో అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణల మధ్య భక్తిశ్రద్ధలతో స్వామివారి ఉత్సవ మూర్తిని సేవలో గర్భగుడికి తరలించారు. ఆలయం అంతటా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అలాగే ప్రధాన అర్చకులు రఘు, ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము ,జితేందర్ శ్రీకాంత్ తదితరులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎస్ అంజనారెడ్డి, ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్లు సునీల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు

# బదిలీ పై వెళ్లిన సీనియర్ జడ్జి కి ఘన సన్మానం







ఇబ్రహీంపట్నం, మే 13 (వృదయం ప్రతినిధి ) మెట్ పల్లి న్యాయవాదుల ప్రేమభిమానాలు వెల కట్టలేనివని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు. మెట్ పల్లి నుండి జగిత్యాల కి ఇటీవల ఆయన బదిలీ అయిన సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ పనిచేసిన 20 నెలల కాలంలో బార్ అసోసియేషన్ సభ్యులు చూపించిన అభిమానం, ఆప్యాయతలు జీవితకాలం మర్చిపోలేనని అన్నారు. ఇక్కడి అనుబంధం మరికొంతకాలం కొనసాగడం కోసమే దేవుడు జగిత్యాల బదిలీ చేసాడేమోనని పేర్కొన్నారు. తన విధి నిర్వహణలో భాగంగా ఎవరినైనా నొప్పించి ఉంటే క్షమించాలని కోరారు. అనంతరం న్యాయవాదులు సీనియర్ సివిల్ జడ్జికి శాలువా కప్పి ఘనంగా సన్మానించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్యా రాజారాం, మెట్ పల్లి, కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రామ్ రెడ్డి, తోట ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, ఎపిపి లు చెర్లపల్లి ఆనంద్ గౌడ్, జి. ప్రణయ్, ఎజిపి అబ్దుల్ హాఫీజ్, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు, వడ్డేపల్లి శ్రీనివాస్, కుమారం శ్రీనివాస్, గంద్ర ప్రవీణ్ రావు, కంతి మోహన్ రెడ్డి మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు